# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


మంగళవారం 24 డిసెంబరు 2024


## జాతీయ పునర్నిర్మాణంలో యువత పాత్ర కీలకం



సమస్యలపై ఏబివిపి పోరాటం అద్భుతం: రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ


మిగతా 5లో


## గవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన :జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి






మిగతా 4లో


## ఉప రాష్ట్రపతి జగదీష్ దన్ ఖడ్ పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



కౌడిపల్లి మేజర్ న్యూస్: ఈ నెల 25వ తేదీన కౌడిపల్లి మండలం తునికి లో గల కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగే కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి హాజరుకానున్న నేపథ్యంలో అధికారులు కుమ్మరంగా ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం నాడు జిల్లా కలెక్టర్ సందర్శించి పనులను పర్యవేక్షించారు. కృషి విజ్ఞాన కేంద్రంలో సేంద్రియ వ్యవసాయం చేసే రైతులతో మాట్లాడే కార్యక్రమానికి ముమ్మార ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశించారు. అలాగే హెలిపాడ్ ట్రైల్స్ ను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి , అదనపు కలెక్టర్ నగేష్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం




మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు





మిగతా 5లో


## గీతం పాలక మండలి సభ్యులుగా ఇద్దరు మహిళా నాయకులు

స్వాగతించిన గీతం అధ్యక్షుడు ఎం.భరత్




మిగతా 4లో

# దుబ్బాక మండల కేంద్రంలో ఆర్ ఏ ఎఫ్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో ఫ్లాగ్ మార్చ్
## శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా ఫ్లాగ్ మార్చ్



దుబ్బాక అర్బ. సూర్య మేజర్ న్యూస్: భారత హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ లో ఒక భాగమైన ఆర్.ఏ.ఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) 1992 సంవత్సరంలో భారత హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించినదని సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి పి ఆదేశానుసారం ఫ్లాగ్ మార్చ్ సోమవారం నిర్వహించడం జరిగిందన్నారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం దేశంలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ఈ సమస్య యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో హాకింపెట్ సికింద్రాబాదు నందు 99 బెటాలియన్ కలదనితెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి జిల్లాకు రావడం జరిగిందన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సోమవారం దుబ్బాక సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దుబ్బాక మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల సమస్య మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి నిర్వహించడం ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎస్ఐ గంగరాజు మిరుదొడ్డి ఎస్ఐ పరశురామ్ భూంపల్లి ఎస్ఐ హరీష్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టిపి బగేల్ ఇన్స్పెక్టర్లు హరిబాబు మల్లేశ్వరరావు ఆర్ఎఎఫ్ సిబ్బంది పోలీస్ సిబ్బంది 75 మంది ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ల నిర్మాణాలు

**- కొండాపూర్ మండలంలో వందల ఎకరాల్లో వెంచర్లు - అనుమతులు గోరంత కట్టడాలు కొండంత**

**- గేటెడ్ కమ్యూనిటీ అనుమతులు లేకుండా వెంచర్ల చుట్టూ ప్రహరీ గోడలు - అన్నీ తెలిసిన పట్టించుకోని పాలకులు**

**- ప్రభుత్వ భూముల్లో నుండి వెంచర్లకు రహదారులు - నోటీసులతో సరిపెడుతున్న అధికారులు**

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని ముని దేవుని పల్లి. మల్కాపూర్. మల్లేపల్లి. గుంతపల్లి. మన్ సాన్ పల్లి. గంగారం. మాందాపురం. మాచేపల్లి. కొండాపూర్. తొగర్ పల్లి. గ్రామాల పరిధిలో సుమారు 2000 ఎకరాలలో వెంచర్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేపట్టకుండా నిర్వాహకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అధికారులు ఎవరు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది ఏ ఒక్క వెంచర్ కు కూడా గేటెడ్ కమ్యూనిటీ అనుమతులు లేవు కానీ దానికి విరుద్ధంగా ప్రతి వెంచర్ చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించి ప్రధాన ద్వారం వద్ద గేట్లు వేసుకుని చుట్టుపక్కల రైతులకు తమ పొలాల వద్దకు వెళ్లకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న సందర్భాలు చాలా ఉన్నాయి ఈ విషయమై జిల్లా స్థాయి అధికారుల ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేదు వెంచర్లలో ఏర్పాటు చేస్తున్న రోడ్లు 33 ఫీట్లకు తక్కువ ఉండకూడదు కానీ దానికి విరుద్ధంగా కొన్ని వెంచర్లు 25 ఫీట్ల వరకే రోడ్లు వేస్తున్నారు వెంచర్ల లో కి వెళ్లడానికి ప్రధాన రహదారులు ప్రభుత్వ భూములు ఉన్న వ్యథేచ్ఛగా రోడ్లు వేసుకొని ప్రభుత్వ భూములను సైతం కబ్జా చేస్తున్నా నిబంధనాలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న వెంచర్లపై సంబంధిత శాఖ అధికా రులకు ఫిర్యాదులు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు జిల్లా కలెక్టర్ స్పందించి నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న వెంచర్లను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నాం.



Government of Telangana
Office of the District Panchayat Officer, Sangareddy.
No. 1497/2024/A7-Ps. Date : 04.10.2024

MEMO

Sub: - Panchayats - Requested to take action on unauthorized constructions & Unauthorised layouts cropped in the Kondapur Mandal and Demolition of compound wall which have constructed in the approved DTCP layout roads to get access for neighbouring lands in Kondapur Mandal – Instructions issued - Regarding.

Ref: - Lr.No. 253/2024/DTCPO/SRD, dated:31.08.2024 of the District Town & Country Planning Officer, Sangareddy.

* * *

In the reference cited above, the District Town & Country Planning Officer, Sangareddy has informed that, Unauthorized layouts cropping in the Kondapur Mandal and venture developers have constructing the compound wall around the approved layouts roads for which neighbouring lands are not getting the access in Malkapur village, Manidevunipally village, Mansanpally village, Mohammadpur village, Machepally village, Gangaram village of Kondapur Mandal.

In view of the above, the Panchayat Secretaries, Gram Panchayats, Malkapur, Manidevunipally, Mansanpally, Mohammadpur, Machepally and Gangaram Gram Panchayats of Kondapur mandals and the Mandal Panchayat Officer, MPP., Kondapur are directed to take necessary action accordingly as per rules in force and to report compliance.

Sd/- T. Sai Baba,
District Panchayat Officer,
Sangareddy.

To
The Panchayat Secretaries Gram Panchayats Malkpuar, Manidevunipally, Mansanpally, Mohammadapur and Machepally of Kondapur Mandal. (Through MPO, MPP., Kondapur).
The Mandal Panchayat Officer, MPP., Kondapur.

//t.c.f.b.o//

Administrative Officer

# రైతు కూలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అరికట్టాలి**

**: సిపిఎం పార్టీ కొండాపూర్ మండల కార్యదర్శి కే రాజయ్య**



కొండాపూర్ మండలంలోని గోపులారం గ్రామంలో ఇంటింట సిపిఎం విరాళాల సేకరణలో రాజయ్య మాట్లాడుతూ కార్మికులు హక్కుల కోసం పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడలను తెచ్చారు వీటితో కార్మిక వర్గానికి ప్రమాదకరమన్నారు తమ వేతనాల కోసం హక్కుల కోసం పోరాడకుండా కార్మిక వర్గాన్ని బానిసలోనికి నెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు కార్మిక వర్గం ఐక్యంగా నాలుగు లేబర్ కోడలను మరో విరచిత పోరాటం తప్పదన్నారు సౌకర్యాలు కల్పించకుండా కార్మిక వర్గానికి అన్యాయం చేస్తుందన్నారు అలాగే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించాలని స్వామినాథ సిఫారసులు అమలు చేయాలని రెండు లక్షల రుణమాఫీ ప్రతి రైతుకు వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి అన్నారు వ్యవసాయ కార్మికులకు 200 పని దినాలు కల్పించి రోజుకు 600 వేతనం ఇవ్వాలని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు జనవరి 25 నుండి 28 వరకు తెలంగాణ రాష్ట్ర మహాసభలను రైతులు కార్మికులు కూలీలు ఈ యొక్క మహాసభలను విజయవంతంగా చేయాలని మీ సహాయ సహకారాలు అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బాబురావు రమేష్ బిక్షపతి రవి సాయిలు తదితరులు పాల్గొన్నారు

## చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం నేడు బైక్ ర్యాలీ : చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ అధికార ప్రతినిధి అందె అశోక్

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల : అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో నేడు మంగళవారం ఉదయం 10:30 నిమిషాలకు చేర్యాల పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం హనుమాన్ టెంపుల్ నుండి సిద్దిపేట కలక్టరేట్ కార్యాలయం వరకు బైకు ర్యాలీ నిర్వహించి అనంతరం సిద్దిపేట కలెక్టర్ కు వినతి పత్రం సమర్పిస్తామన్నారు. చేర్యాల,మద్దూరు, కొమురవెల్లి, ధూల్మిట్ట మండలాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ అధికార ప్రతినిధి అందె అశోక్ ఓ ప్రకటనలో కోరారు.



## కరాటే పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థుల ఘనవిజయం
## యువర్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ ఫౌండర్

**కరాటే మాస్టర్ శ్రీకాంత్ ని శాలువాతో ఛాంపియన్షిప్ కప్పుతో అభినందించారు**





దుబ్బాక అర్బ/సూర్య మేజర్ న్యూస్: జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో దుబ్బాక పట్టణ విద్యార్థులు రెండు బంగారు రెండు వెండి పథకాలు సాధించారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. డైనమిక్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆదివారం మేడ్చల్ లక్ష్మి ఫంక్షన్ హాల్లో జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి సుమారు 1000 మంది విద్యార్థులు పాల్గొనగా సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణం లచ్చ పేట మోడల్ స్కూల్ మేఘన గోల్డ్ మెడల్ శర్వాణి సిల్వర్ మెడల్ గాయత్రి వివేకానంద విద్యాలయం నిశాల్ సిల్వర్ మెడల్ మాస్టర్ మైండ్ స్కూల్ హర్షవర్ధన్ గోల్డ్ మెడల్ సాధించారు. బంగారు వెండి పతకాలు సాధించిన విద్యార్థులను అలానే కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ నీ డైనమిక్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా వారు అభినందించారు. అలానే ఆర్ఎస్ఎస్ కాయ్ వ్యవస్థాపకులు మాస్టర్ నగేష్ సురేందర్ అభినందించారు.ఐ

## బొబ్బాయిపల్లి గ్రామంలో ఇంటింటి ఇందిరమ్మ ఇండ్ల సర్వే
## రెడ్డమైన రవీందర్,తూ మహేందర్,రవి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: రేవంత్ రెడ్డి పాలనలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రెడ్డమైన రవీందర్ అన్నారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని బొబ్బాయిపల్లి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వే పారదర్శకంగా నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కోల ఉపేందర్ మాజీ ఎంపీటీసీ తూ మహేందర్ విలేజ్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మహేష్, రెడ్డమైన రవి, లింగం, రవీందర్, రమేష్, పంచాయతీ సెక్రెటరీ, కనకయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తులకు ఉచితంగా ఆన్లైన్ సేవలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి గ్రామంలో ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిటిజన్ ఆన్లైన్ సేవలను సోమవారం ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి సంబంధిత ఆన్లైన్ సేవలను స్వయంగా అందజేశారు. ఉచితంగా ఆధార్ కార్డు , పాన్ కార్డు , ఓటర్ ఐడి కార్డు , ఆరోగ్య బీమా కార్డు , లేబర్ ప్రమాద బీమా కార్డు , రేషన్ కార్డులను ఆన్లైన్లో దరఖాస్తులు నమోదు చేశారు. మొదటి రోజున దాదాపు 182 మంది, సోమవారం రోజు 250 మంది మొత్తం 400 పైన ప్రజలు ఆన్లైన్ సేవలను వినియోగించుకున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బంజరను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తుల వినతి



మద్దూర్/మేజర్ న్యూస్: మర్మాముల గ్రామపంచాయతీ పరిధిలోని బంజరను గ్రామ పంచయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఏకాభిప్రాయ తీర్మానంతో మద్దూరు తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఏ ఎస్ ఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఏర్పాటుకై పార్టీలకతీతంగా ఏకాభిప్రాయ తీర్మానంతో సంతకాల సేకరణ చేపట్టి తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ ఏర్పాటుకు అన్ని సౌకర్యాలు కలిగి ఉండి అర్హత కలిగిన బంజరను వెంటనే గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు సుందరగిరి సత్యనారాయణ, మద్దూర్ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ జిలాని, ఎన్నారై ఇప్ప నిష్కాంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేచరేని కనకయ్య, మాజీ వార్డు సభ్యులు ఇంద్ల చంద్రమౌళి, బంగ్లా సుధాకర్ రెడ్డి, మీసా సత్యనారాయణ, జంగిల్ యాదగిరి, చిగుళ్ల రాములు, దాకూరి విద్యాసాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి 2 లక్షల 50 వేల ఎల్ఓసి అందజేత

### -కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ

సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి 2 లక్షల 50 వేల ఎల్ఓసి ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ తెలిపారు. సోమవారం మండలం పరిధిలోని బుస్సాపూర్ గ్రామానికి చెందిన గాంధ్రపాటి స్వామి గత కొద్ది రోజుల నుండి పెరాలసిస్ తో బాధపడుతుండగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులో నిమ్స్ హాస్పిటల్ కు తీసుకెళ్లారు. చికిత్స కు 3 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణకు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే రెండు లక్షల 50 వేల ఎల్ఓసి సీఎం సహాయనిధి కింద వారి మిత్రుడు కి ప్రశాంత్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల ఆపద్బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు పెట్టడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఆదుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించారని అన్నారు. నిరుపేద కుటుంబాల వైద్య ఖర్చులు నిమిత్తం అప్పులు చేసి అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నగదు మంజూరు చేసి భరోసా కల్పిస్తున్నామన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు.



# రసవత్తరంగా సీఎం కప్ స్విమ్మింగ్ పోటీలు



సిద్దిపేట:మేజర్ న్యూస్: సీఎం కప్ జిల్లాస్థాయి స్విమ్మింగ్ పోటీలు సోమవారం ఉత్సాహ వాతావరణంలో పోటా పోటీగా జరిగాయి. స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మను చౌదరి,డివైఎస్ఓ జయదేవ్ ఆర్య సూచనల మేరకు జిల్లాస్థాయి స్విమ్మింగ్ పోటీలను,బాలికలకు,బాలురకు వేరువేరుగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలోని స్విమ్మింగ్ పూల్ లో ఉదయం 10 గంటలకు వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు,డివై ఎస్ ఓ కార్యాలయ సిబ్బంది సమక్షంలో పోటీలను, రాష్ట్రస్థాయి ఎంపికలను నిర్వహించినట్లు తెలిపారు. ఫ్రీ స్టైల్,బ్యాక్ స్ట్రోక్,బటర్ ఫ్లై,బ్రెస్ట్ స్ట్రోక్ విభాగాలలో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా నుండి సుమారుగా 40 మంది వరకు క్రీడాకారులు వివిధ మండలాల నుండి హాజరై పాల్గొన్నట్లు తెలిపారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. అనంతరం వివిధ విభాగాలలో గెలిచిన క్రీడాకారులకు మెడల్స్ ప్రధానం చేశారు. జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో పాటు, భోజన వసతులు కల్పించినట్లు తెలిపారు.

# ప్రభుత్వ భూమిలో బహుళ అంతస్తుల నిర్మాణాలు

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి

### కలెక్టరేట్ లోని ఏవో పరమేశం కు వినతి పత్రం అందజేత

పటాన్ చెరు మేజర్ న్యూస్... ప్రభుత్వ భూమిలో దర్జాగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్న అధికారులకు కనిపించడం లేదా అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి మండిపడ్డారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పాలన అధికారి పరమేశం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ పటాన్ చెరు మండలం పాటి గ్రామ సర్వేనెంబర్ 193,193/5 లో గల లావని పట్ట, అసైన్డ్ భూమి 2.6 ఎకరాల భూమి 193 లో అసైన్డ్, ప్రభుత్వ భూమి సుమారు 2 ఎకరాల భూమిని మిర్చి డెవలపర్, విన్సిటి ఆర్ ఎస్ ఆర్ అనే నిర్మాణ సంస్థలు 247 విల్లాలు ఒక్కొక విల్ల 3 నుండి 4 కోట్లు,155 అపార్ట్ మెంట్లు ఒక్కొకటి 80 లక్షలు ధరతో అమ్మకానికి పెట్టి నిర్మిస్తున్నారన్నారు, ఇందులో 15 శాతం ప్రభుత్వ భూమి ఉందన్నారు. అమాయక కొనుగోలు దారులు కోట్లల్లో మోసపోయి అప్పుల బారిన పడే అవకాశం ఉందన్నారు. సుమారు 3.5 ఎకరాల భూమి 40 కోట్ల ప్రభుత్వ ఆస్తి కబ్జాతో బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణం చేపట్టిన మిర్చి డెవలపర్ అధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసు కొని ప్రభుత్వ ఆస్తులను కాపాడడంతోపాటు మిర్చి డెవలపర్ సంస్థపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## మున్సిపల్ ఆవరణంలో క్రిస్మస్ వేడుకలు

### - మున్సిపల్ చైర్మన్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ



తూప్రాన్ :మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో క్రిస్మస్ పండగ సందర్భంగా క్రైస్తవ సంఘాల కోరిక మేరకు తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో క్రైస్తవ మత పెద్దలతో పురపాలక సంఘ ఆవరణలో, పోలీస్ కార్యాలయంలో మరియు తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో క్రైస్తవ సంఘం మత పెద్దలు కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బజారు విశ్వరాజ్, సిద్దిరాములు గౌడ్, ఉమర్ , పెంటా గౌడ్,రేకల కృష్ణ గౌడ్,సత్యనారాయణ. క్రైస్తవ మత పెద్దలు మోజెస్, సాల్మన్ రాజ్, న్యూటన్ పిట్ట, రాజ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## పిల్లలలో అవగాహన శక్తి పెంపొందేలా కృషి చేయాలి



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : చిన్నారులు మంచి ప్రవర్తన కలిగి ఉంటూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండేలా వారి శక్తి సామర్థ్యాలను పెంపొందించడానికి కృషి చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక అన్నారు. దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో సోమవారం రిలయన్స్ ఫౌండేషన్ క్రై ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడి సహాయకురాళ్లకు ఈసీసీ ప్రాజెక్టులో భాగంగా ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పట్ల చిన్నారులు మంచి ప్రవర్తన పెంపొందించుటకు తమ పనులను తాము నిర్వహించుకునేలా అంగన్వాడి సహాయకులు కృషి చేయాలన్నారు. అనంతరం అంగన్వాడి ఉపాధ్యాయులు లేని సమయంలో చిన్నారులకు బోధన ఎలా చేయాలని అంశాలను సీఆర్పీలు నారాదాసు ఉమాదేవి మంద భార్గవిలు అంగన్వాడి సహాయకురాళ్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రాజలింగం, బ్లాక్ కోఆర్డినేటర్ సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



గణిత శాస్త్రవేత్త గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని దూల్మిట్ట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్దూరు మండల విద్యాధికారి వరదరాజు చేర్యాల మండల విద్యాధికారి కిష్టయ్యలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలు క్విజ్ పోటీలు గణిత ఉపన్యాస పోటీలలో పాల్గొన్న విజేతలకు మండల విద్యాధికారులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకునూరు హై స్కూల్ హెడ్ మాస్టర్ ఐలయ్య జాలపల్లి పాఠశాల హెడ్మాస్టర్ మహేందర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి గణిత ఉపాధ్యాయులు చిలుక వెంకటయ్య కాంపల్లి సమత నిమ్మ ఉపేందర్ రెడ్డి తోపాటు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టరు ఏం.మను చౌదరి

## ఇంచార్జ్ సిపి అఖిల్ మహాజన్,ఏ ఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ పుష్పగుచ్ఛాలు అందజేత ,పటిష్టమైన బందో బస్తు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా ఐడిఓసి కి సోమవారం రోజున చేరుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఇంచార్జ్ సీపీ అకిల్ మహాజన్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ లు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. మొదటగ పోలీసు గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్ అనంతరం ఐడీఓసీ మొదటి అంతస్తులోని స్టేట్ ఛాంబర్ లో తేనేటి విందును స్వీకరించి కలెక్టర్, సీపీ లతో ముచ్చటించారు. అనంతరం సిద్దిపేట రూరల్ యంపీడిఒ కార్యాలయ సమీపంలో నిర్వహిస్తున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) 43వ రాష్ట్ర మహాసభ కార్యక్రమానికి బయలుదేరారు. ఈ సందర్భంగా సిరిసిల్ల సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఇన్చార్జి సిపి అఖిల్ మహాజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ పర్యటన సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గవర్నర్ బందోబస్తు కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ మధు, టాస్క్ ఫోర్స్ ఏసిపి



రవీందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీటౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తో పాటు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లన్న సాగర్ లో నీళ్ళున్నా రైతులకు నీళ్లు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది

## దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి




దుబ్బాక అర్బ్. సూర్య మేజర్ న్యూస్: నియోజక వర్గంలోని రాయపోల్ మండల పరిధిలోని తిమ్మక్కపల్లి లో మాజీ జెడ్ పి టి సి లింగాయపల్లి యాదగిరి నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాష్ట్ర నాయకులు మనోహర్ రావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు. కెసిఆర్ హయాంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మొదలు కొని మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల వరకు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.దుబ్బాక నియోజకవర్గంలోని మల్లన్న సాగర్ జల బాండాగారంగా ఉందన్నారు. ఎమ్మెల్యే గా గెలువగానే ఏడాది క్రితం నుండి మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ ల నుండి ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేలా పిల్ల కాలువలు పూర్తి చేయాలని ప్రభుత్వం ను కోరడం జరిగిందన్నారు.ఎన్ని మార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కాలువల నిర్మాణం పక్కన పెట్టి హైదరాబాద్ కు నీళ్ల తీసుకోవడానికి పనులు చేపడుతున్నారని వీరికి రైతుల మీద ఏపాటి ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు. ఈ ఏడు వర్షాభావ పరిస్థితి ఏర్పడటం తో యాసంగి సాగు ప్రశ్నర్థకంగా మారిందన్నారు.యాసంగి కి కాలువలు నిర్మించి సాగునీళ్ల విడుదల చేయకపోతే పంట పొలాలు ఎండి పోవడం ఖాయమన్నారు.ఒక్క గుంట పొలం ఎండినా అది ప్రభుత్వ వైపుల్యం అవుతుందని, ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు.గతంలో నిర్మించిన కాలువలు పిచ్చి గడ్డి మొక్కలతో పూడికతో నిండిపోయిందని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కాలువలు పూర్తి చేసి చెరువు కుంటలకు పంట పొలాలకు సాగునీరు విడుదల చేయలేని పక్షం లో హైదరాబాద్ కు మల్లన్న సాగర్ నుండి తరలించే నీటిని వేలాది మంది రైతులతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు.ఇప్పటికే రుణమాఫీ 50% మాత్రమే అయిందని, 100% మాఫీ చేయాలని ఆయన కోరారు.రైతు భరోసా సైతం వానాకాలం యాసంగి రెండు పంటలయి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాజకీయాలు పక్కన పెట్టి రైతుల హితమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.

# గీతం పాలక మండలి సభ్యులుగా ఇద్దరు మహిళా నాయకులు

## స్వాగతించిన గీతం అధ్యక్షుడు ఎం.భరత్





గాంధీ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ (గీతం) పాలక మండలి (గవర్నింగ్ బాడీ) సభ్యులుగా ఇద్దరు ప్రముఖ మహిళా నాయకులు జస్టిస్ కె.విజయలక్ష్మి, పద్మజ చుందూరు చేరినట్టు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ వ్యూహాత్మక చర్య విశ్వవిద్యాలయం యొక్క వైవిధ్యం, మహిళా ప్రాతినిధ్యం, దాని నాయకత్వ నిర్మాణంలో చేర్చడం పట్ల అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతోంది. జస్టిస్ కె.విజయలక్ష్మి: ప్రముఖ న్యాయమూర్తి జస్టిస్ కె.విజయలక్ష్మి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల హైకోర్టులలో న్యాయమూర్తిగా పనిచేసిన అనుభవంతో గీతం పాలక మండలిలో చేరారు. ఆమె విశిష్టమైన కెరీర్ లో రెండు రాష్ట్రాలలో ప్రభుత్వ న్యాయవాదిగా కూడా సేవలందించారు. మధ్యవర్తిత్వ వ్యవహారాలలో నిపుణురాలిగా ప్రసిద్ధి చెందిన జస్టిస్ లక్ష్మి, తన న్యాయపరమైన చతురతతో విశ్వవిద్యాలయ పాలనను గణనీయంగా మెరుగుపరచగలరని అభిలషిస్తున్నారు. పద్మజ చుందూరు: ఫైనాన్షియల్ సర్వీసెస్ నిపుణురాలు పద్మజ చుందూరు మనదేశంతో పాటు అమెరికాలో కూడా ఆర్థిక సేవల రంగంలో 37 ఏళ్లకు పైగా విస్తృత అనుభవాన్ని కలిగి ఉన్నారు. ఎన్ఎస్ డీఎల్, ఇండియన్ బ్యాంక్ వంటి గౌరవప్రదమైన సంస్థలలో క్రియాశీల భూమిక పోషించడంతో పాటు, ఆర్థిక వ్యవహారాలలో వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. డిజిటల్ బ్యాంకింగ్, కార్పొరేట్ గవర్నెన్స్, నాయకత్వంలో ఆమె లోతైన నైపుణ్యం గీతంకు అమూల్యమైనది.జస్టిస్ లక్ష్మి, పద్మజలను పాలక మండలిలో చేర్చుకోవడం గీతం కమ్యూనిటీకి సాధికారత కల్పించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తోంది. వారి నాయకత్వం, అంతర్దృష్టులు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందిని వారి సంబంధిత రంగాలలో రాణించేలా ప్రేరేపిస్తాయని భావిస్తున్నారు.గవర్నింగ్ బాడీ సమావేశంలో కొత్త సభ్యులకు గీతం అధ్యక్షుడు ఎం.భరత్ ఘనస్వాగతం పలికారు. 'జస్టిస్ లక్ష్మి, పద్మజలు బోర్డులో ఉండటం గౌరవంగా భావిస్తున్నాం. వారి ఉనికి నిస్సందేహంగా మా విశ్వవిద్యాలయం యొక్క నిర్ణయాత్మక ప్రక్రియను సుసంపన్నం చేస్తుంది. ప్రపంచ స్థాయి విద్యను అందించే మా మిషన్ కు దోహదం చేస్తుంది' అని ఆయన వ్యాఖ్యానించారు.విభిన్న దృక్కోణాలకు విలువనిచ్చే సమ్మిళిత వాతావరణాన్ని గీతం పెంపొందిస్తున్నందున, ఈ విశిష్ట నాయకుల చేరిక శ్రేష్ఠత వైపు దాని ప్రయాణంలో ఒక మైలురాయిని సూచిస్తోంది.

# అగ్ని వీర్ ఉద్యోగాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి

## జనవరి 7 నుండి 27 వరకు దరఖాస్తు చేసుకోవాలి

## : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి...త్రివిధ దళాలలో అగ్నివీర్ ఉద్యోగాలకు జిల్లాలోని నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. అగ్ని వీరు ఉద్యోగాలకు 2005 జనవరి 1 నుండి 2008 జూలై 1వ తేదీ మధ్యలో జన్మించిన వారు అర్హులన్నారు. స్త్రీ/ పురుషులు అవివాహితులై ఉండాలి. జనవరి ఒకటో తేదీ నుండి జనవరి 27వ తేదీ వరకు అగ్ని వీర్ ఉద్యోగాలకు ఆన్లైన్లో చేసుకోవాలని కలెక్టర్ కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆన్లైన్లో మార్చి 22వ తేదీ నుండి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు, ఆన్లైన్ దరఖాస్తులకు https:/agnipathvayu.cdca.in వెబ్సైట్లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలకాలి

- ముఖ్యమంత్రి రాకతో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరింత ముందుకు వెళుతుంది
- ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి
- ఏడుపాయాలలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లలో మెదక్ శాసనసభ్యులు

## మైనంపల్లి రోహిత్ రావు





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మెదక్ జిల్లా ప్రజలు ఘన స్వాగతం పలికి , పర్యటన విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రోహిత్ రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఏలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు.ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అదనపు కలెక్టర్ నగేష్, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండలం చుంచనకోట గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి గారి తండ్రి దామోదర్ రెడ్డి గారు స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు ఆదివారం అక్కడికి చేరుకొని దామోదర్ రెడ్డి గారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# జాతీయ పునర్నిర్మాణంలో యువత పాత్ర కీలకం

## సమస్యలపై ఏబివిపి పోరాటం అద్భుతం :రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



సిద్దిపేట:మేజర్ న్యూస్: విద్యార్థి శక్తి జాతీయ శక్తి అని జాతీయాభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమైందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వ్యక్తి వికాసం కోసం కాకుండా జాతీయ వికాసం కోసం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఏబివిపి నుండి ఎంతోమంది గొప్ప నాయకులుగా ఎదిగారని గుర్తు చేశారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఏబివిపి 43వ రాష్ట్ర మహాసభల ఉద్ఘాటన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మహాసభలను ప్రారంభించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి జాతీయగీతం ఆలపించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఏబీవీపీలో పనిచేసినవారు ఎంత ఎత్తుకు ఎదిగినా కూడా జాతీయ భావాలను మాత్రమే కలిగి ఉంటారన్నారు.దేశ పునర్నిర్మాణంలో విద్యార్థులు, యువత ముందుండాలని సూచించారు.దేశ ప్రగతి కోసం విద్యార్థులు సరికొత్త ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రతి విద్యార్థి భరతమాత సేవలో తరించాలని దేశాన్ని విశ్వగురువు చేయాలన్న వివేకానందుని లక్ష్యం వైపు పయనించాలన్నారు.ప్రతి ఒక్కరిలో జాతీయ భవం ఉండాలని కలలు కనడంతోనే సరిపెట్టుకోకుండా దాన్ని సాధించడానికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.అంతకుముందు అఖిల భారత సంఘటన కార్యదర్శి ఆశిష్ చౌహాన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఏబీవీపీ ప్రస్థానం అన్నింటికన్నా భిన్నమైందని ఏబీవీపీ సామాజిక సమస్యలపై కూడా పోరాటం చేస్తుందన్నారు.హిందీని జాతీయ భాషగా పరిగణలోకి తీసుకోవాలని మొదటగా సూచించింది ఏబీవీపీ అని గుర్తు చేశారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నక్సలిజాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోగలదన్నారు.విద్యార్థులందరూ శారీరక దారుఢ్యం కలిగి ఉండాలని ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందాల్సిన అవసరం ఉందన్నారు.ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి మాట్లాడుతూ ఏబీవీపీ 75 సంవత్సరాల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొందని 55 లక్షల మందితో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఏబీవీపీ గుర్తింపు సాధించిందని రానున్న రోజుల్లో ఏబీవీపీని మరింత విస్తరిస్తామని ఆయన తెలిపారు.ఏబీవీపీ కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులకు సమస్య ఉన్నచోట ఏబీవీపీ ఉంటుందని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తుందన్నారు.పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాల మెడలు వంచి గద్దె దించిన ఘనత ఏబీవీపీకి ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి లోకానికి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు,సామాజిక సమరసత వేదిక కన్వీనర్ అప్పల ప్రసాద్ తోపాటు పలువురు ఏబీవీపీ జాతీయ,రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం

● సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం ● గతంలో ఎన్నడు లేని విధంగా చర్చిల నిర్మాణానికి మరమ్మత్తులు ఆధురనీకరణకు, ● మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు ● అన్ని మతాల సారాంశం మానవసేవయే మాధవ సేవ ● క్రిస్టియన్ సోదరులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు : మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....మెదక్ జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో మాయ గార్డెన్ లో నిర్వహించిన క్రిస్టమస్ సెలబ్రేషన్స్-2024 వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్, మైనార్టీ సంక్షేమ అధికారి జామలా నాయక్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు తో కలిసి శాసనసభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ క్రీస్తు సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారుఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం అన్నారు.గత పాలకులు 10 సంవత్సరాలుగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే 30 కోట్లతో మెదక్ చర్చిని అభివృద్ధి చేసినట్లుగా వివరించారు.గత పాలకులు మెదక్ జిల్లా అభివృద్ధికి కన్నెత్తి కూడా చూడలేదని, అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచామన్నారుమన రాష్ట్ర ముఖ్యమంత్రి మెదక్ జిల్లాకు వస్తున్నట్లుగా వివరించారు.వినయం, కరుణను ఆచరాత్మకంగా చూపించిన వ్యక్తి ఏసుక్రీస్తు అని కొనియాడారు. ఏసుక్రీస్తు




మనుషులను అందరిని ప్రేమించాలి, మార్గంలో నడవాలి, సేవా భావంతో మెలగాలని అన్న క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమన్నారు.ఈ సందర్భంగా క్రిస్టమస్ విందులో శాసనసభ్యులు , ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

## - కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం కోసం పనిచేస్తుంది : సురేష్ షెట్కర్. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు

*ఆదర్శ రైతులను సన్మానించిన ఎంపీ సురేష్,షెట్కర్, టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి*

సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుంది జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిలు అన్నారు. సోమవారం మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జన్మదిన దినోత్సవం , జాతీయ రైతు దినోత్సవం ను పురస్కరించుకొని పోతిరెడ్డిపల్లి రైతు వేదికలో మంజీర రైతు సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రైతు దినోత్సవానికి వారు ముఖ్య అతిథులు గా హాజరై మాట్లాడారు. గత 10 సంవత్సరాలలో గత ప్రభుత్వం రైతులకు రాయితీ విత్తనాలు రాయితీయంత్ర పరికరాలు ఇవ్వడం మానివేసి రైతులను మోసగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు 2 లక్షల లోపు రుణమాఫీ ఇవ్వడంతో పాటు రాయితీపై ఆధునిక వ్యవసాయంత్ర పరికరాలు, మరి ఇరిగేషన్ పరికరాలు ఇస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుంది అన్నారు. మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జన్మదినాన్ని జాతీయ రైతు దినోత్సవం గా జరుపుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు రైతులకు రైతు ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, ఈ కార్డుల ద్వారా రైతులకు ఉచిత కార్పొరేట్



వైద్య సేవలు వందేళ చూడాలని రైతులు ఎంపీటీసీఐసీ చైర్మన్ లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 200 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో సుమారు 20 మంది ఆదర్శ రైతులకు ఎంపీ, టిజీఐఐసి చైర్మన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జెడి ఎంఎల్ఎస్ బండరీ వసంతకుమారి, మంజీరా సమాఖ్య రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో ఉత్తమ రైతు అవార్డు అందుకున్న రత్న గారి మానస రాజేశ్వర్ రెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఆదివారం నిర్వహించిన జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీతల కార్యక్రమంలో నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన రత్న గారి మానస రాజేశ్వర్ రెడ్డి,అవార్డు అందుకున్నారు.క్షేత్రస్థాయిలో పరిశీలించిసంబంధిత అధికారులు రత్న గారి మానస రాజేశ్వర్ రెడ్డిలను ఎంపిక చేసి యాదగిరిగుట్టలో అవార్డును కన్వీనర్ పావని రెడ్డి, నేతృత్వంలో చేర్మెన్ గున్న రాజేందర్ రెడ్డి,యానాల ప్రభాకర్ రెడ్డి,చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమానికి రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి,ఆలేరు ఏమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ వీఫ్ బీర్ల ఐల్లయ్య, పాల్గొన్నారు. ఈసందర్భంగా రత్న గారి రాజేశ్వర్ రెడ్డి. మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న తనను జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత కార్యక్రమంలో మెదక్ జిల్లా నుండి ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని ఆయన పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు వరం ఎమ్మెల్సీ డాక్టర్. వండేరు యాదవ రెడ్డి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు వరం ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్. వండేరు యాదవ రెడ్డి అన్నారు.కుకునూర్ పల్లి మండల కేంద్రానికి చెందిన బాలయ్య 37500రూ,విజయలక్ష్మి 15000రూ లకు సోమవారం ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి చేతుల మీదుగా సీఎంఆర్ రిలీఫ్ అండ్ చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులు కేసీఆర్ ఆదేశాల మేరకు మంజూరైనట్లు తెలిపారు.మెరుగైన వైద్యం చేయించుకుని సీఎంఆర్ రిలీఫ్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ ఎస్ స్టేట్ మాజీ కౌన్సిల్ మెంబర్ కోల సద్గుణ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేతకి డ్రై క్లీనింగ్ అండ్ సారీ ఫోల్డింగ్ సెంటర్‌ను ప్రారంభించిన పులిమామిడి రాజు





సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణంలోని 10వ వార్డులో ,గురు నగర్ కాలనీ సండే మార్కెట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రై క్లీనింగ్ అండ్ సారీ ఫోల్డింగ్ మరియు క్లీనింగ్ సెంటర్ ను ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగింది. ఈ సెంటర్ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు, 10వ వార్డు కౌన్సిలర్ సాతాని శ్రీశైలం కలిసి తమ స్వహస్తాలతో రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించడం జరిగింది. ఇట్టి మిషన్ ద్వారా పట్టు సారీస్, ఎంబ్రాయిడింగ్ వర్క్ ఉన్న సారీస్, ముడతలు అయినటువంటి సారీస్ ను రోలింగ్ చేసి వాటిని ముడతలు లేకుండా మరియు కొత్తవిగా రూపొందించడం జరుగుతుంది. అదేవిధంగా మరకలుగా ఏర్పడినటువంటి వస్త్రాలను క్లీనింగ్ చేయబడును. ఇటువంటి చక్కటి అవకాశాన్ని సదాశివపేట ప్రజలకు కల్పించినందుకుగాను బగిలి శ్వేత విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను పులిమామిడి రాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వడ్ల వీరేశం, ఆరూర్ అంజన్న, వీరారెడ్డి, నర్సింలు, చాపల హనుమంతు, అశోక్ స్వామి, చక్రపాణి, శ్రీశైలం, సోమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
24 డిసెంబర్ 2024

# వీరభద్రీయులకు అన్ని ప్రభుత్వ పథకాలు అందేందుకు కృషి చేస్తా

## కటపల్లి రాజేశ్వర్‌రావు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ వీరభద్రీయ వీరముష్ఠి కేంద్ర సంఘం ఆద్వర్యంలో జాతీయ వీరభద్రీయ వీరముష్టి సంఘం నూతన రిజిస్ట్రేషన్ పాత్రాని జాతీయ అధ్యక్షులు కటపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించి మాట్లాడుతూ ఈ యొక్క జాతియ రిజిస్ట్రేషన్ కొరకు ఎంతో కష్ట పడి ఢిల్లీకి వెళ్లి అక్కడ అధికారులతో మాట్లాడి ఘన విజయం సాధించి రిజిస్ట్రేషన్ పాత్రని మనకు అందజేసిన కటపల్లి ఎల్లేష్ (ప్రెస్)కు,చెవ్వ చిత్తరంజన్‌కు జాతీయ సంఘం, కేంద్ర సంఘం తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. అదే విధంగా మా కుల సభ్యులు రాష్టంతో పాటు ఇతర రాష్ట్రాల సభ్యులకు సహాయ సహకారాలు అందించడమే కాక ప్రభుత్వం తరపున అన్ని పథకాలు విద్యా, వైద్యం అందేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం అధ్యక్షులు కటపల్లి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి చెవ్వ కొండయ్య, కోశాధికారి కటపల్లి రవి కుమార్, జాతీయ సంఘం కార్యదర్శి పొన్నల శివరాజ్, కోశాధికారి కటపల్లి గండిస్వామి, ట్రాస్ట్ వైస్ చైర్మన్ చెవ్వ విజయ్ చందర్ , సంఘాల ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా టి.ఎస్.జి.ఓ.స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గన్‌ఫౌండ్రిలోని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సోమవారం సాయంత్రం టిఎన్‌జిఓ స్కూల్ ఏడ్యుకేషన్ హైదరా బాద్ జిల్లా యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం. భాస్కర్‌ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగింది. ఈ వేడుకలను ముఖ్య అతిథిగా ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమీషనర్ జూపల్లి నర్సింగ్‌రావు పాల్గొని క్రిస్మస్ వేడుకల కేక్‌ను కట్‌చేసి, అందరికి క్రిస్మస్ పండుగ శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కె.ఆర్.రాజ్‌కుమార్.ఎం. భాస్కర్‌లు కల్సి ప్రత్యేక ంగా శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేసి క్రిస్మస్ వేడుకల శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ప్రతినిధులు జయంతి రెడ్డి,ఫెరోజ్ అహ్మద్,ముజాహిద్ అలీ,ఠాకూర్,మోహియునుద్దీన్,ఫోరం నేతలు దేవేందర్, యూసుఫ్ పాష,రమేష్,సూర్య,మీర్జా,సుదర్శన్,శివా, అరుణ, లావణ్య,జేమ్స్, డేవిడ్,రథన్,రాకేష్, రాణి, రేణుక,సునీల్, అనురాధ, విజయ లక్ష్మి,ప్రవీణా, సుగుణారెడ్డి,జాకీర్,కృష్ణ,అనిల్,సౌంజన్య తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో గంజాయి పట్టుకున్న శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు



చందానగర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలిలో భారీ ఎత్తున గంజాయిని శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు .హైదరాబాద్ జియాగూడకు చెందిన శ్రీకాంత్ (25) బీదర్ నుంచి నగరానికి గంజాయిని తరలిస్తున్నాడన్న పక్కా సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు గోపన్ పల్లిలో అదువులోకి తీసుకున్నారు. బీదర్ లో గంజాయిని కొనుగోలు చేసి నగరానికి తీసుకువస్తున్న క్రమంలో శ్రీకాంత్ ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు నుండి 9.3 కేజీల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# 27న అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర సదస్సు

### ఎంపి ఈటలకు ఆహ్వాన పత్రిక అందజేసిన ప్రతినిధులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి కొత్తపేటలోని బాబూ జగ్జీవన్ రామ్ భవన్‌లో జరుగనున్న అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు కౌలె జగన్నాదం తెలిపారు. 27వ తేదీ ఉదయం 10గంటల నుండి సాయంత్రం వరకు జరుగనున్న ఈ సదస్సుకు విశ్వకర్మలు, యువత, విద్యార్థి, మేదావులు హాజరు కావాలని మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం కోరారు. ఈ మేరకు మహాసభ ప్రతినిధులతో కలిసి ఆయన ఎంపి ఈటెల రాజేందర్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు.

# రేవతి కుటుంబానికి అండగా కదిలిన వైశ్య సమాజం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సంధ్య థియేటర్ ఘటనలో మరణించిన రేవతి కుటుంబానికి వైశ్య సమాజం అండగా నిలుస్తుందని వి బి జి వ్యవస్థాపకులు మడిపడిగే రాజు అన్నారు. సోమవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు రేవతి భర్త భాస్కర్ ను కలిసి తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందజేసి భరోసా కల్పించారు. వైశ్యులకు ఎక్కడ ఆపద ఉన్న తాము అండగా నిలుస్తామని అధినేత బండారు సుబ్బారావు పేర్కొన్నారు. కాశి ,ఇమ్మడి రమేష్, రామ సత్యనారాయణ , ఆలపాటి శ్రీధర్, పబ్బతి రవి, కొల్లిపర రవి, నరేష్ ,డాక్టర్ శ్రీకాంత్, చీకోటి దయాకర్ తదితరులు రేవతి కుటుంబానికి సహాయం అందించారు. ఈ సందర్భంగా రేవతి కుటుంబానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా...ఎల్లమ్మ కల్యాణం



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ నల్లపోచ మ్మ దేవాలయంలో ఎల్లమ్మ కల్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమా నికి వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి హజరైనారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి దీవెనలు తీసుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేటర్ ను శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ..ప్రతి ఒక్కరికి దైవ భక్తితో పాటు దేశభక్తి, ఆధ్యాత్మిక చింతన ఉండాలన్నారు. భక్తిమార్గం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, సకల సౌభాగ్యాలు కలుగుతాయన్నారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండా లని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమ ంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గోపాలకృష్ణ యాద వ్, వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు



# హైదరాబాద్‌లో వెల్నెస్-సెంట్రిక్ కో-వర్కింగ్ స్పేస్ ప్రారంభం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : వెల్వర్క్, భారతదేశంలో తొలి వెల్నెస్–సెంట్రిక్ కో–వర్కింగ్ స్పేస్గా, వృత్తిపరులకు ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన పని వాతావరణాన్ని అందిస్తోంది. యోగా సెషన్లు, వ్యక్తిగత కౌన్సెలింగ్, మరియు ఒత్తిడి, ఆందోళన తగ్గించే వరా ప్లతో ఇక్కడ పనితో పాటు శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.ఇంటీరియర్లు పచ్చదనంతో, సౌకర్యవంతమైన ఫర్నిచర్తో రూపొందించబడి, శాంతి మరియు ఉత్పాదకతను పెంచుతాయి. ఎంపీయం గ్రూప్ 1985 నుండి నిర్మాణ రంగంలో నాణ్యతకు గుర్తింపు పొందింది. గిరీష్ మల్పానీ నాయకత్వంలో 30కి పైగా ప్రాజెక్టు విజయవంతంగా పూర్తి చేసి, 5 మిలియన్ చదరవు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి చేసింది.గచ్చిబౌలిలో మొదటి సెంటర్ విజయవంతంగా ప్రారంభించిన తరువాత, వెల్వర్క్ ఇప్పుడు హైదరాబాద్లోని అమీర్పేట్లో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రీస్, కామర్స్ మంత్రిశ్రీధర్ బాబు,తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఐటీ , ఇండస్ట్రీస్ శాఖ జయేశ్ రంజన్ హాజరైనారు వసవి ఎంపీయం గ్రాండ్ భవనంలో, ఇది 5,50,000 చదరవు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడింది. అమీర్పేట్ మెట్రో జంక్షన్ సమీపంలో ఉన్న ఈ కార్యాలయం 370 సీట్లు కలిగి ఉంది. ఈ భవనంలో 250కి పైగా కార్యాలయాలు మరియు రిలయన్స్, టాటా వెస్ట్సైడ్ వంటి ప్రముఖ సంస్థలు ఉన్నాయి.

### ముగిసిన టిఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో

# బి.స్వామినాథన్ క్రికెట్ టోర్నమెంట్ ఆటల పోటీలు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ. రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీల ఆదేశాలమేరకు హైదరాబాద్ యూనియన్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్ ఆధ్వర్యంలో 11వ బి. స్వామినాథన్ క్రికెట్ టోర్నమెంట్ క్రికెట్ కప్ సెమి ఫైన ల్స్,ఫైనల్స్ ఆటల పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో మాజీ కార్యదర్శి జి. ప్రభాకర్,అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ కోశాధికారి సయ్యద్ అసదుద్దీన్,కేంద్ర సంఘం తరపున బి. శంకర్,జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,సభ్యులు కె. శ్రీనివాస్,ఖాలీద్,వైదిక్ ,ముఖీమ్ ఖురేషి,ఈ.ఎన్.టి. యూనిట్ రాజు, మహ్మద్ వహీద్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు. చివరి రోజు సెమి ఫైనల్సలో సివిల్ సప్లయిస్ జట్టుపై యూత్ ఫోర్స్ జట్టు విజయం సాధించి, ఫైనల్స్‌లో,సెంట్రల్ లైబ్రరీపై విజయ ధంకా మ్రోగించి, స్వామినాథన్ మెమోరియల్ కప్‌ను కైవసం చేసుకుంది. .

# సంగారెడ్డిలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు




సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డిలో రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పోతిరెడ్డిపల్లి లో రైతు వేదిక లో తెలంగాణ మంజీర రైతు సమాఖ్య జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఎంపీ సురేష్ షెట్కార్, మాజీ స్పోర్ట్ చైర్మన్ సంగమేశ్వర్ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, వ్యవసాయ జిల్లా అధికారి శివప్రసాద్, రైతు సంఘం నాయకులు పి రవీందర్, జైపాల్, సంఘ్ శెట్టి, వెంకట్రావు, జలీల్, మల్లికార్జున శెట్టి, మాణయ్య, ధనుంజయ ల్, రాజు గంట శివయ్య,శేఖర్, మల్లన్న మరియు రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అమిత్ షా వైఖరిని ఖండిస్తూ టి పి సి సి జనరల్ సెక్రటరీ ఆంజనేయులు ఆధ్వర్యంలో మీడియా సమావేశం



సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డిలో అమిత్ షా వైఖరిని ఖండిస్తూ టి పి సి సి జనరల్ సెక్రటరీ ఆంజనేయులు ఆధ్వర్యంలో మీడియా సమావేశం. సంగారెడ్డి పట్టణంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ లో భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రఘు గౌడ్, సిద్దన్న, సత్యనారాయణ, కుమార్, మహేష్ గౌడ్, అశోక్ రెడ్డి, కూన సంతోష్, నవాత్ నాగరాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ, దళిత, బహుజన సంఘాలతో కలెక్టరేట్ ముందు నిరసన

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి– భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా హేళన చేస్తూ మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలని ఈ రోజు జిల్లా కేంద్రం సంగారెడ్డిలో కలెక్టరేట్ ముందు బీసీ, దళిత,బహుజన సంఘాల తో ఏర్పడిన రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచమే గర్వించదగ్గ మేధావి అని అంబేద్కర్ పట్ల హేళన చేస్తూ మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమని అన్నారు. తక్షణమే కేంద్ర మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అమిత్ షాపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యాంగ పరిరక్షణ జిల్లా కన్వీనర్ బీరయ్య యాదవ్, అంబేద్కర్ స్టడీ సర్కిల్ అధ్యక్షులు రామారావు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు రాలు మందుల వరలక్ష్మి దళిత సంఘాల



నాయకులు అశోక్, దుర్గాప్రసాద్, %ఎజఐం% నాయకులు అతిమెల మనిక్, గిరిజన నాయకులు జైపాల్ నాయక్, బహుజన నాయకులు ఎంపీజే అన్వర్, మహమూద్ అలీ అంజయ్య, శ్రీకాంత్, పల్లె సంజీవయ్య, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్వీఎంబీపీ అకాడమీ క్రికెట్ పోటీలు

బెజ్జంకి,సూర్యన్యూస్:మండల కేంద్రంలో జనవరి 5 తేది నుంచి ఆర్వీఎంబీపీ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ ప్రతినిధి మానాల రవి సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.విన్నర్ టీమ్ కు కప్పు తో పాటు రూ.50 వేలు నగదు,రన్నర్ టీమ్ కు కప్పుతో పాటు రూ.25 వేలు నగదు అందజేస్తామన్నారు.టోర్నమెంట్ పాల్గొనే క్రీడాకారులు టోర్నీ నియమనిబంధనలు పాటించాలని నిర్వాహకులు సూచించారు.ఆసక్తి కలిగిన క్రీడాకారులు జనవరి 2వ తేదీ లోపు తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని,మరిన్ని వివరాలకు క్రీడా కమిటీ సభ్యులు డీ.వెంకటేశ్వర్ రావు, సంగం మధు,జేరిపోతులబాబు 8639368444,9010197977,9618 56 4647,9010838880 నంబర్లను సంప్రదించాలని మానాల రవి కోరారు.

# భవిత జూనియర్ కళాశాలలో గణిత దినోత్సవ వేడుకలు




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. రామానుజన్ జయంతి దినోత్సవం గణిత దినోత్సవం గా జరపడం జరుగుతుంది దాన్ని పురస్కరించుకుని భవిత జూనియర్ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు మాట్లాడుతూ ప్రతిరోజు గణితానికి సంబంధించింది, ప్రతి ఒక్క వ్యక్తి ఏదో ఒక విషయంలో ఉపయోగించడం జరుగుతుంది. కావున నేటి సమాజంలో గణితం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి, రాజు, గణిత అధ్యాపకులు మల్లేశం, విజయలక్ష్మి, కళాశాల అధ్యాపకులు సుజాత, సంతోషి, మంజుల, లలిత, పావని, మహేష్, నిలోఫత్ రెడ్డి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి మృతి

తూప్రాన్ :మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని కరీం గూడా దగ్గర ఉన్న హైవే బ్రిడ్జి దగ్గర వారం రోజుల క్రితం ఆటో ట్రాలీ బైకును ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ పోతరాజు పల్లి గ్రామస్తులు పల్లపు అశోక్ (39) అదే అనే వ్యక్తి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు. ఈనెల16 వ తేదీ సాయంత్రం సమయంలో స్కూటీపై మృతుడు అశోక్ టోల్ గేట్ వైపుకు వెళుతుండగా బ్రిడ్జి క్రింది వైపు నుండి వేగంగా వచ్చిన ట్రాలీ ఆటో ఢీకొనడంతో అశోక్ తీవ్రంగా గాయపడ్డాడు అతన్ని గాంధీ ఆసుపత్రిలో చేర్పించగా వారం రోజుల పాటు చికిత్స పొందుతూ సోమవారం ఎన్ని గంటలకు మధ్యాహ్నం చనిపోయినట్లు ఎస్సై తెలిపారు ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు



## మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డికి సన్మానం



తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తో పాటు టౌన్ ప్లాన్ దుర్గయ్య, అకౌంటెంట్ శ్రీనివాస్, కలిసి నూతనంగా వార్డ్ ఆఫీసర్లు, బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శాలువతోని సత్కరించారు, ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారు ప్రజా సమస్యలపై అవగాహన తెలుసుకొని ప్రజల పట్ల ఎలా వివరించాలి, ప్రజా సమస్యలను తెలుసుకొని మున్సిపల్ కార్యాలయానికి సమస్య ఉన్న మీ దృష్టికి వచ్చిన వెంటనే ఆ సమస్యను పై అధికారులకు తెలిపి ఆ సమస్యను పరిష్కరించాలని వారికి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ప్రసన్నకుమార్, జూనియర్ అకౌంటెంట్ శివకుమార్, వార్డ్ ఆఫీసర్స్ రవి, శంకర్ రెడ్డి, నరేష్, సాయి చరణ్, మహేష్ కుమార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు చైర్పర్సన్ శంకుస్థాపనలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని 18, 19 వార్డులలో మున్సిపల్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్లు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారానికి మున్సిపల్ నిధులను కేటాయిస్తూ సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, కౌన్సిలర్లు హనుమంత్ రెడ్డి , బీరప్ప యాదవ్ , ప్రభు నాయక్ , ఏఈ కిష్టయ్య , స్థానికుల సంతోష్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ అగ్రి ట్రేడర్స్ రైతు సేవ కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ పట్టణంలోని రైతులకు అందుబాటులో ఉండి నాణ్యమైన పురుగుమందులను ఎరువులను అందచేయుటకు నూతనంగా ఏర్పాటు చేసిన కిసాన్ అగ్రి ట్రేడర్స్ రైతు సేవ కేంద్రాన్ని గజ్వేల్ మాజీ శాసనసభ్యులు ప్రస్తుత సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ , అధ్యక్షతన నూతనంగా ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జిన్నా భగవాన్ రెడ్డి శ్రీశైలం గౌడ్ బాబాపురం రాజు, కుమ్మరి రఘుపతి, జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బజారు విశ్వ రాజ్, గడప దేవేందర్, దుర్గం నాగేష్, కృష్ణగౌడ్ ,సిద్ధిరాములు గౌడ్ సత్యనారాయణ, పెంటా గౌడ్, సాదా వెంకటరాములు,జింక మల్లేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత సమాజం చెడుకు ఆకర్షితులయ్యే విధంగా ఎర్రచందనం దొంగగా నటించిన హీరో అల్లు అర్జున్

- తెలుగువారి పరువు ఎక్కడికో తీసుకపోయి
- సినిమా ద్వారా మెసేజ్ చెడు మార్గం వైపుతీసుకుపోయారా?
- అల్లు అర్జున్ బాధిత కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం చెల్లించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, పోలీసులకు క్షమాపణ చెప్పాలి
- బిఆర్ఎస్ పార్టీ నాయకులు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటుందని చెప్పడం వారి అవివేకానికి నిదర్శనం
- బిజెపి నాయకులు అల్లు అర్జున్ కు వత్తస్సు పలకడం దురదృష్టకరం
- సినిమాలు యువతకు సమాజానికి మంచి సందేశం ఇచ్చే విధంగా ఉండాలి

### దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్

అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఐలాపురం కనకయ్య యాదవ్ మాట్లాడుతూ డిసెంబర్ 4వ తేదీన విడుదలైన పుష్ప 2 సినిమా బెనిఫిట్ షో కు హీరో అల్లు అర్జున్ సంధ్యా థియేటర్ కు రోడ్ షో ద్వారా వచ్చి సినిమా చూసిన సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి చనిపోవడం దురదృష్టకరమని వారి అబ్బాయి శ్రీతేజ్ ప్రాణాపాయ స్థితిలో ఉండడం బాధాకరమని తెలిపారు. జరిగిన సంఘటనకు హీరో అల్లు అర్జున్ మానవత దృక్పథం తోటి మాట్లాడకపోగా తాను తెలుగువారి పరువును ఎక్కడికో తీసుకుపోయిన అని చెప్తున్నారు. అంటే అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప 2 లో ఎర్రచందనం దొంగగా నటించి యువతను సమాజాన్ని చెడు మార్గం వైపు తీసుకపోయినా అని గొప్పగా చెప్పాలనుకుంటున్నారా అని తెలిపారు. జరిగిన సంఘటనకు బాధపడి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆదుకోవాల్సింది పోయి అల్లు అర్జున్ ఎవరో రాసిన స్క్రిప్టును చదువుతూ పోలీసుల పైన ప్రభుత్వం పైన విమర్శలు చేయడం సిగ్గుచేటని తెలిపారు. అల్లు అర్జున్ బాధిత కుటుంబానికి కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే అల్లు అర్జున్ బేషరతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోలీసులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనలో బాధ్యుడైన హీరో అల్లు అర్జున్ పోలీసులు అరెస్టు చేస్తే గతంలో హీరో నాగర్జున ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను హైడ్రా కూల్చేస్తే ఈ సంఘటనలు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను కాంగ్రెస్ పార్టీ దెబ్బతీస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పడం వారి అవివేకానికి నిదర్శనమని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు బెనిఫిట్ షో లు సినిమా టికెట్ రేట్లు విపరీతంగా పెంచుకోవడానికి అనుమతి ఇచ్చిందని తెలిపారు. బిజెపి పార్టీ నాయకులు అల్లు అర్జున్ కు వత్తస్సు పలకడం దురదృష్టకరమని తెలిపారు. గతంలో చాలా సినిమాలు యువతకు సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చాయని తెలిపారు. ఈ విధంగా సినిమాలు యువతకు సమాజానికి మంచి చేసే విధంగా ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్యక్షులు పాతూరి భూపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం పాతూరి శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ ఇప్ప మల్లయ్య, సింగిర్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పోయిన సెల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన వన్ టౌన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: శనిగరం శ్రీనివాస్ అనే వ్యక్తి సిద్ధిపేట పట్టణంలో నెల రోజుల క్రితం ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఫోన్ నెంబర్ ను IMEI నంబర్ ను CEIR పోర్టల్ నందు అప్లోడ్ చేయడం జరిగిందనీ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు తెలిపారు. ఫోను దొరికిన వ్యక్తి నుండి రికవరీ చేసి సంబంధిత బాధితునికి సోమవారం రోజున అప్పగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నా , గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయినా వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన %జజు×=% ద్వారా పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని తెలిపారు . ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

## తెలుగు దేశం పార్టీ కి యువత అధిక సంఖ్యలో పాల్గొని సభ్యత్వం నమోదు చేయాలని

### తెలుగు దేశం పార్టీ యువత అధ్యక్షులు డాక్టర్ పొగాకు జయరాం చెందర్

దుబ్బాక అర్సి. సూర్య మేజర్ న్యూస్: మున్సిపాలిటీ దుబ్బాక ఆర్యవైశ్య భవన్ లో సోమవారం పార్లమెంట్ టిడిపి కన్వీనర్ ఇల్లేందుల రమేష్ అధ్యక్షతన మెదక్ పార్లమెంటు కమిటీ తెలుగు యువత సభ్యత్వ నమోదు కార్యక్రమ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగారాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు డాక్టర్ పొగాకు జయరాం చందర్ హాజరయ్యారు. సమావేశం లో పొగాకు జయరాం చందర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని తెలంగాణను అభివృద్ధి చేసిన పార్టీ అని తెలిపారు. తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు లో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణా ను అభివృద్ధి చేసిందే తెలుగుదేశం పార్టీ అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి యువత లో నైపుణ్యం ను పెంచి రాష్ట్రంలో హైటెక్ సిటీ ని కట్టి విప్రో మైక్రోసాఫ్ట్ ఎన్నో పదుల సంఖ్యలో ప్రతిష్ఠాత్మక కంపెనీలను తీసుకువచ్చి లక్షల జీతాల తో యువత కు అందులో ఉపాధి కల్పించి వారి కుటుంబాలలలో గణనీయంగా మార్పులు తీసుకువచ్చిన నాయకులు చంద్రబాబు నాయుడు అని తెలిపారు. మెదక్ పార్లమెంట్ టిడిపి కన్వీనర్ ఇల్లేందుల రమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో నే పేదలు బాగుపడ్డారని ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా స్వర్గీయ ఎన్టీఆర్. మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు. తెలంగాణ ను అభివృద్ధి పథంలో నడిపించారని తెలిపారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా నారా చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రతిష్ఠాత్మిక కంపెనీలు తెచ్చి లక్షల మంది యువతకు ఉపాధి కల్పించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించారని తెలిపారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పేద మధ్యతరగతి ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించారని తెలిపారు. పేదప్రజలు యువత



తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు లో పాల్గొనాలని తెలిపారు. రాష్ట్ర తెలుగుయువత నాయకులు కర్ణంపల్లి రూపేష్ రెడ్డి మాట్లాడుతూ యువత కు తెలుగుదేశం పార్టీ విడదీయరాని సంబంధం ఉందని తెలిపారు. సభ్యత్వ నమోదు లో యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశములో రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు పొగాకు జయరాం చందర్ మెదక్ పార్లమెంటు టిడిపి కన్వీనర్ ఇల్లేందుల రమేష్ రాష్ట్ర తెలుగు యువత నాయకులు కర్ణంపల్లి రూపేష్ రెడ్డి పార్లమెంట్ ఆడహక్ కమిటీ సభ్యులు అశోక్ గుప్తా దమ్ము యాదగిరి గౌడ్ జనార్దన్ పెరుడి వెంకట్ రెడ్డి ఆకుల రాములు ర్యాకాం రవీందర్ రమేశ్ గౌడ్ పెంబర్తి భాస్కర్ జహంగీర్ నర్సింలు లింగం ఎల్లయ్య గణేష్ శ్రీకాంత్ రామ్ గోపాల్ చంద్రారెడ్డి రమేష్ నగేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్

### జిల్లా అధ్యక్షునికి సన్మానం



కొండాపూర్ మేజర్ న్యూస్:- తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల ఆఫీస్ సబర్డినేట్ నుండి డిప్యూటీ కలెక్టర్ వరకు ఒకే వేదికగా టి జి ఆర్ ఎస్ ఏ ఏర్పాటు చేశారు. ప్రతి ఉద్యోగి సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర అధ్యక్షులు లచ్చిరెడ్డి సార్ ఆధ్వర్యంలో ముందుకు వెళ్తున్నామని సంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎంపికైన కొండాపూర్ మండల డిప్యూటీ తాసిల్దార్ మర్రి ప్రదీప్ తెలిపారు. అధ్యక్షునిగా ఎంపికైనందుకు కొండాపూర్ మండల రెవెన్యూ ఉద్యోగులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ ఉద్యోగి సంక్షేమం కోసం పనిచేస్తానని, భూభారతి చట్టం రైతుల సమస్యలకు సంజీవనిల పనిచేస్తుందని గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారులను ప్రభుత్వం నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రెవెన్యూ ఉద్యోగులంతా ఐక్యంగా పనిచేసి రైతులకు, ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచే సి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడం కోసం పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మహాదేవ్, సర్వేయర్ సిద్దులు, రమేష్ , ఆంజనేయులు , షమ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల నారుమడులను పరిశీలించిన మర్కుక్ మండల వ్యవసాయ అధికారి



మర్కుక్ మేజర్ న్యూస్ : మండల వ్యవసాయ అధికారి వసంతరావు మర్కుక్ లో వివిధ రైతుల నారు మడులను సోమవారంసందర్శించారు. యాసంగిలో డిసెంబర్ జనవరి నెలలో అధిక చలి ఉండటం వలన వరి పంటలో అన్ని సమస్యలు తలెత్తుతాయి ముఖ్యంగా ఎండటం చనిపోవడం నారు ఎదగకపోవడం జింకు దాతులోపం కాండంతో ఉధృతి వంటి ప్రధాన సమస్యలు మనం గుర్తించవచ్చు. ఈ సమస్యలను అనుగమించడానికి సస్యరక్షణ చర్యలు పాటించాలి. చలికి తట్టుకునే వారి రకాలను ఎంపిక చేసుకోవాలి. జేజిఎల్ 24423, జేజిఎల్ 18047, ఎం టి యు 1010, ఆర్ ఎన్ ఆర్ 5048, కె ఎన్ ఎం 733 రాత్రి వేళలో చలి ఉధృతి ఎక్కువగా ఉండటం వలన వరి నారుమడి పై పాలిథిన్ షీట్ లేదా టర్ఫలిన్లను, ప్లాస్టిక్ సంచు లతో కుట్టిన పట్టాలను రాత్రి వేళలో కప్పి ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే తీసివేయాలి. రాత్రిపూట నారుమడిలో నీరు లేకుంటే చలి ప్రభావం మొక్కలపై తక్కువగా ఉంటుంది కాబట్టి ప్రతిరోజు ఉదయం నీటిని పెట్టి సాయంత్రం తీసివేయాలి. రాత్రి ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తగ్గినప్పుడు పోషక లోపాలు ముఖ్యంగా జింకు లోపల లక్షణాలు కనిపిస్తుంది. దీని నివారణకు 1 లీటర్ నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలి. చలి తీవ్రత వల్ల నేల నుంచి పోషకాలు మొక్కలకు అందక నారుమడి ఎర్రగా మారుతుంది. దీని నివారణకు 19:19:19 పోషకాన్ని 10 గ్రాములు మరియు 2.5 గ్రాముల కార్బన్డిజం మ్య%శీ%కోజాబ్ జేబును ఒక లీటర్ నీటికి కలిపి 7 నుంచి 10 రోజుల రెండుసార్లు పిచికారి చేయాలి. యాసంగిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది కాబట్టి నారు దశ నుంచి తగు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి నారు తీయడానికి వారం రోజుల ముందు రెండు గుంటల నారుమడికి 800 గ్రాముల కర్బోఫ్యురాన్ 3జీ గుళికలు వేయాలి అని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు విష్ణు రజనీకాంత్ మీనాక్షి పాల్గొన్నారు.

## నేడే డయల్ యువర్ డి ఏం



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: నేడు మధ్యాహ్నం 12.00 గంటల నుండి 1.00 గంటల వరకు డయల్ యువర్ డి ఏం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి సోమవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట , దుబ్బాక డిపోల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమస్యలు,సలహాలు మరియు సందేహాల కొరకు చరవాణి 9959226271 నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.